

# అతను-ఆమె

## గంటి భానుమతి

రైలాగినట్లయింది. స్టేషన్ అనుకుంటాను. కళ్ళు విప్పకుండానే వెచ్చదనం కోసం, రగ్గుని మెడవరకూ లాక్కుని ఒత్తిగిల్లాను.

మాటలు, ఒక్కసారిగా పెద్దగా, వినిపించి, నా బెర్తు దగ్గరగా ఆగాయి. మళ్ళా గట్టిగా మాటలు. ఇంత గట్టిగా మాట్లాడుతారేంటి? అందరూ పడుకున్నారని తెలీదా!

''శివయ్యా! తెల్లదుప్పట్లు, రగ్గులూ ఉన్నాయి...'' అని ఒకళ్ళూ...

''ఇందులో పూరీలున్నాయి. అక్కా, ఈ సంచిలో స్టీలు డబ్బా ఉంది. అందులో కూరపెట్టాను...''

''ఇందులో పప్పుచెక్కలూ చేగోడీలూ ఉన్నాయి. నీళ్ళ సీసా ఇదిగో ఈ మూల పెట్టాను..''.

మత్తుగా ఉన్న నేను, ఓ కన్ను తెరిచి చూసాను. కింద రెండు బెర్తుల మీదకి వచ్చినవాళ్ళు. ఈ పది మంది వాళ్ళని సాగనంపడానికి వచ్చిన వాళ్ళా!

వాళ్ళని, వాళ్ళ నలిగిన బట్టల్ని చూసి అనుకున్నాను. పొరపాటున ఈ ఏసీ కంపార్టుమెంటులోకి ఎక్కారా అని...

''కాస్త మెల్లిగా మాట్లాడండి... మేం అంతా పడుక్కుని ఉన్నాం...'' ఎవరో గట్టిగా అన్నారు.

నేను అనాలనుకున్నది, అనలేక పోయాను. ఇంకెవరో అన్నారు.

ఒక్కసారి నిశ్శబ్దం. మళ్ళీ మాటలు. ఈసారి గుసగుసలు 'మీ మల్లేశం పెళ్ళేవయినా చేసుకుంటాడేమో కనుక్కో అన్నయ్యా...''

''దిగండి. రైలు కదుల్తుందో ఏమో...'' అని ఎవరో హెచ్చరించారు.

అందరూ వెళ్ళిపోయారు. రైలు కదిలే సమయానికి అతనూ ఆమె వచ్చారు. నా బెర్తు దగ్గర నుంచున్నారు.

''నీకు గర్వంగా ఉందా!'' అన్నాడు ఆమె పక్కని సరిచేస్తూ.

''అవును. మనలాంటి అదృష్టం అందరికీ రావాలి...'' అంది పడుకుంటూ.

''పడుకో... బాగా తెల్లారాక అందరూ లేచినప్పుడు మనం కూడా లేద్దాం...''

ఆ తర్వాత నిశ్శబ్దం. నాకేం వినపళ్ళేదు.

నా నిద్రపోయింది.

''మీరొక్కరూ ఎందుకూ! ఇక్కడికొచ్చేయండి...'' అన్న కొడుకు దగ్గరికి ప్రయాణం అవుతున్నాను. రాత్రి ఫ్లైటు. అంతవరకూ కర్నూల్లో ఉన్న తమ్ముడి దగ్గర ఉండి, అక్కడినుంచి టాక్సీ తీసుకుని ఒక్కడినే వెళ్ళిపోతాను.

ఆలోచిస్తూనే నిద్రపోయాను.

కాఫీ, టీ అని అరుస్తున్న అబ్బాయిని పిలిచి అడిగాను.

ఏం స్టేషనని. వరంగల్లు అని చెప్పి ఆగాడు కానీ, నేను కాఫీ, టీ రెండు వద్దన్నాను.

కాజీపేట వచ్చేసరికి బాగా వెలుగొచ్చింది. అందరూ కింద కూచున్నారు.

అప్పుడు చూసాను వాళ్ళిద్దర్నీ.

పెళపెళలాడుతున్న తెల్ల, కొత్తబట్టల్లో అతనూ, మెరుపు మెరుపుల ఎర్ర చీరలో ఆమె చెరో కిటికీ పక్కన కూచున్నారు. ఇద్దరూ నలుపే. అరవయి దాటిన వాళ్ళే. ఇద్దరికీ కళ్ళజోళ్ళున్నాయి. ఇద్దరి జుట్టు బాగా తెల్లగా ఉంది. కొనుక్కొన్న నవలని చదువుకుంటూ మధ్యలో వాళ్ళని చూస్తున్నాను. ఇద్దరూ కూడా ఎవరితోనో సెల్‌లో మాట్లాడుతున్నారు. గట్టిగా మాట్లాడుతుంటే, అందరూ విసుగ్గా వాళ్ళని చూసారు.

సికింద్రాబాదులో రైలాగాక, కాఫీ తాగి, లోపలికొచ్చేసరికి, అతనూ ఆమె పూరీలు తింటున్నారు. తినడం అయిపోయాక, ఆ పేపరు ప్లేట్లని ఎక్కడ పారేయాలో తెలీలేదు.

ఏసి కంపార్టుమెంటు కాబట్టి, కిటికీ తలుపు తీయడానికి రాలేదు.

''అక్కడ చేయి కడుక్కునే బేసిన్ కింద ఉంటుంది. అక్కడ వేసి రండి...'' అని నా పక్కనున్న నీలం టీ షర్టతను అన్నాడు.

''మేం మొదటిసారి ఇలాంటి దాన్లో వస్తున్నాం. అందుకే తెలీదు...'' అంటూ ఆమె సిగ్గుపడుతూ అంది.

ఈ లోపల ఆమె సెల్ మోగింది.

కిటికీ వైపుకి జరిగి, తలని కిటికీకి ఆనించి "హల్లో..." అంటూంటే, ఆమె మొహంలో నవ్వు, సంతోషం రెండు కనిపిస్తున్నాయి.

"మాకు ఫ్రెండ్స్ ఎక్కువ. ఆమెకి ఇంకా ఎక్కువ" అన్నాడాయన.

ఆ మాట నిజమే. పది నిమిషాలకోసారి ఆమె ఎవర్తోనో మాట్లాడుతూనే ఉంది.

నాకు ఓ సెల్ ఉంది. ఎప్పుడూ నిశ్శబ్దంగా ఉంటుంది.

"చాలామంది వచ్చారే మిమ్మల్ని దింపడానికి..." అన్నాను.

గర్వంగా వాళ్ళిద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. ఆ వెంటనే ఆమె లేచి, నన్ను కిటికీ దగ్గర కూచోమన్నట్లు చేత్తో సైగ చేసింది. ఆమె వెళ్ళి భర్త పక్కన కూచుంది. నేను కిటికీ దగ్గరికి జరిగాను.

"వాళ్ళంతా మా ఊరి వాళ్ళు. మా లాగా, ఓ చిన్నచెక్క పొలం ఉన్న వాళ్ళు. నా కోసం, నడిచి ఓ మైలు దూరం, ఆటోలో ఆరు కిలోమీటర్లు, బస్సులో ఓ పన్నెండు కిలోమీటర్లు ప్రయాణం చేసి, విజయవాడ వచ్చారు.

వాళ్ళంతా నా రక్తం పంచుకున్న వాళ్ళు కాదు. మనసును పంచుకున్న వాళ్ళు. ఇన్ని ఏళ్ళకి కొడుకుని కలుసుకోడానికి వెళ్తున్నానని, నా సంతోషాన్ని పంచుకుందుకు వచ్చారు..."

ఆ కళ్ళల్లో సంతోషం, మెరుపు.

ఒకప్పుడు అమెరికా వెళ్తూంటే, నా కళ్ళలో దుర్గ కళ్ళల్లో యిలాంటి మెరుపూ, సంతోషం ఉండేది. ఈ రోజున కాదు. ఎందుకంటే, దుర్గ పై లోకాలకి చేరుకుని పద్నాలుగు నెలల పదకొండు రోజులయింది. ఏదో రోజులీడుస్తున్నాను.

"ఎక్కడున్నాడు మీ అబ్బాయి?" నా పక్కనున్న నీలం షర్టు అడిగాడు.

"బొంబాయి" గర్వం గొంతులో, కళ్ళల్లో.

"నేను రైలెక్కడం ఇదే మొదలు. పెద్దాడు తిర్పతి తీసుకెళ్తానన్నప్పుడు, అత్తమ్మకి పక్షవాతం వచ్చింది. అప్పుడు వెళ్ళలేదు.

అమ్మా దిగులు పడమాక, "నిన్ను ఏసీ రైల్లో అయిద్రాబాదు తీసుకెళ్తాను. బొంబాయి, ఢిల్లీ చూపిత్తాను అని అన్నాడు. కానీ, వాడే టిక్కెట్టు తీసుకుని పైకెళ్ళిపోయాడు.." కళ్ళు తుడుచుకుంది ఆమె.


అతను అందుకున్నాడు.

"ఆడికి, పెద్దగా చదువు రాలేదు. పదో క్లాసు ప్యాసయ్యాక, మిలట్రీలో మా ఊరి మనిషి చేర్పించాడు. కానీ, యుద్ధంలో పోయాడు. ప్రాప్తం... అంతే. చేతికందొచ్చిన వాడిని అలా దేశంకి యిచ్చేస్తాం..." గొంతులో జీర, వణుకు.

నేను అంతేగా... చేతికందొచ్చిన వాడిని అమెరి

# కనబడుట లేదు

ఎవరూ స్థిమితం గానూ కుదురుగానూ లేని చోట
ఎక్కేవాళ్ళూ దిగేవాళ్ళూ ఎదురుచూసే వాళ్ళూ
ఒకటే కోలాహలం
నిల్చునట్లున్నా ఏ మాత్రమూ నిలకడ లేని బస్టాండ్!
బస్సు దిగి ఉసూరుమని బయటికొస్తూంటే
ఇదేమిటి ఈ పక్క గోడ నా చూపుల్ని లాగేసింది
పోస్టర్లతో ఉక్కిరి బిక్కిరవుతున్న ఈ గోడ
తప్పిపోయిన వాళ్ళ ఫొటోల పోస్టర్ల గోడ
పిల్లల యువకుల యువతుల వృద్ధుల ఫొటోలు
ఐనా తప్పిపోవడానికి వయసేమిటి
పోస్టర్ల ఫొటోల కింద ఆనవాళ్ళ వివరాలు
పేరూ వూరూ ఒడ్డూ పొడుగూ ఒంటి ఛాయా
పలికే భాషా బట్టల తీరూ రంగూ రూపూ
ఆఖర్న - ఆచూకీ తెలపాలని ఓ కన్నీటి వినతి!
వీళ్ళంతా దారి తెలియక తప్పిపోయారా
లేక ఏ దారో చూసుకుని వెళ్ళిపోయిరా
లేక ఏ దారీ మిగల్లేదని నిష్క్రమించారా
అవమానమా ఆవేదనా అలగడమా ఆవేశమూ
అమాయకత్వమా అసహనమా ఆందోళనా
ఎందుకు వెళ్ళిపోయుంటారు ఏ భారంతో
ఇప్పుడెక్కడుండి వుంటారెక్కడ ఏ నీడలో
ఏ ఎండలో ఏ శిబిరంలో ఏ వాకిట్లో ఏ ఏట్లో
లేక ఏ నగరపు నిగనిగల ఎడారిలో ఎక్కడ
ఊళ్ళల్లో వీళ్ళ ఇళ్ళు వెలితి కమ్మిన కళ్ళతో
ఎంతగా చెదిరి ఎదురుచూస్తున్నాయో కదా
ఎంత వెలితి అంటే ఎట్లా చెప్పేది
మనిషి వెలితిని కొలవగలరా ఎవరైనా?
కొలతకందని విషాదరాగంలో తడిసిన ఇళ్ళు -
ఇళ్ళ తలుపుల్లో కిటికీల్లో తెరుచుకున్న నమ్మకం
వీళ్ళు ఏదో ఓ రోజు దారి పట్టుకుని
తిరిగొస్తారని, వొస్తూవొస్తూ సందడి రాగాన్ని తెస్తారని!



కానీ, కొన్నాళ్ళుపోతే ఈ పోస్టర్లు మసకబారొచ్చు
వీటి మీద కొత్త ఫొటోల్లో కొత్త నినాదాలో
సరికొత్త మాయా ప్రకటనల మహా ఆఫర్లో వాలొచ్చు
లేక ఈ గోడను కూల్చి ఇక్కడే ఓ మాల్ లేవొచ్చు
కొన్నాళ్ళుపోతే మనుషుల ఆనవాళ్ళే మారిపోవచ్చు
ఈ ఆనవాళ్ళతో ఎట్లా గుర్తుపట్టేది
ఎన్నాళ్ళకు ఇళ్ళకు నిండైన సందడి రాగం?

చుట్టూ చూశాను
ఏదీ నడవట్లేదు అసలు నడకలే లేవు
పరుగులూ రొదలూ తొడుగులూ తొక్కిసలాటలూ
ఎవడికి వాడు తప్పిపోయినట్లు తిరుగుతున్న
ఈ మాయాజాల కాలంలో
ఎవడి ఆచూకీ మాత్రం ఎవడికి తెలుస్తుంది
ఎవడు ఎవడి కోసం అన్వేషించగలడు
ఓ వెర్రి నమ్మకంతో ఈ పోస్టర్లు వేశారు గానీ
ఎవడు ఈ ఆనవాళ్ళను వెంట తీసుకెళ్ళగలడు
మనుషులేంటి ముందుకెళ్ళాలన్న మొండి పరుగులో
దేశాలకు దేశాలే తప్పిపోతున్నాయి
అవునూ-
తప్పిపోతున్న దేశాల ఫొటోల్ని ఎక్కడ అతికిస్తారో!
నాలో లోపల చిక్కుచిక్కు ఆలోచనల సుడిగాలులు
సుడిగాలుల్లో పడి నేనూ తప్పిపోతున్నానా
లేక ఇప్పటికే తప్పిపోయానా
ఈ గోడను మళ్ళీ పట్టిపట్టి చూస్తున్నా
నా ఫొటో కూడా వుందా అని!
లేదు లేదు, కానీ కానీ
నన్ను గన్న నా పల్లెటూరు తన మట్టి చేతుల్తో
ఎక్కడ నా ఫొటోను అతికిస్తున్నదో ఏమో!
తప్పిపోలేదు తప్పిపోలేదనే మట్టిమాటను
చెప్పడానికి రేపే మా వూరెళ్తాను
బసెక్కి!

-దర్భశయనం శ్రీనివాసాచార్య
సెల్: **94404 19039**

కాకి అప్ప చెప్పేయ లేదా!'' ఆ రెండింటి తేడా నాకు బాగా తెలుసు.

''మా చిన్నవాడు, వాడొక్కడే మిగిలిన కొడుకు, చదువుకుంటానంటే, వొద్దనలేదు. విజీవాడలో ఉంచి చదివించాం. వాడి స్నేహితుడు బొంబాయి తీసుకెళ్ళాడు. అక్కడు ఉజ్జోగం.

ఇన్నేళ్ళ తర్వాత ఇప్పుడు జీతం పెరిగిందిట. ఇల్లు కూడా దొరికిందిట. రమ్మనమంటే, మేం వెళ్ళ లేదు. మా ఊరిని విడిచి వెళ్ళాలనిపించలేదు..''

ప్రతీ మధ్య తరగతి వాడి కథ ఇలాగే ఉంటుంది ఓల్డ్ స్టోరీ.

''రెండు నెలల క్రితం మా ఇద్దరికీ, చెరో సెల్ కొనుక్కోడానికి డబ్బు పంపించి, అందులోంచి మాట్లాడమన్నాడు.

ఓ రోజున ఫోన్‌చేసి మమ్మల్ని ఆశ్చర్య పరుస్తానని అన్నాడు... అలాగే ఆశ్చర్య పరిచాడు. బొంబాయి రావడానికి రెండు టిక్కెట్లు పంపాడు ఆశ్చర్యపోయాం. మరో పది రోజులకి, విజయవాడ హోటల్లో ఏసి గదిని రెండు రోజులకి తీసుకున్నట్లుగా కాయితాలు పంపాడు. అదీ ఆశ్చర్యమే.

ఆ తర్వాత మరో వారం రోజులకి చెక్కు పంపించాడు జగ్గయ్యపేట వచ్చి మార్చుకుని డబ్బు తీసుకున్నాం''.

అన్నీ ఆశ్చర్యమే... అవును వాళ్ళకి అన్నీ ఆశ్చర్యమే. ఆశించకపోతే అన్నీ ఆశ్చర్యమే.

''విజీవాడొచ్చాం. దుర్గమ్మని చూసాం. పానకాల సామిని చూసాం... ఇవన్నీ చూస్తాం అని అనుకోలేదు...''

ద గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్

''పొద్దున్న స్టేషన్‌కొచ్చాం. మా ఊరి వాళ్ళందరూ వచ్చారు''.

అందరూ శ్రద్ధగా ఆ ఓల్డ్ స్టోరీని వింటున్నారు.

నాకు మాత్రం అంతమంది ఉన్న అతని మీద ఈర్ష్య కలిగింది. నాకూ చుట్టాలున్నారు. స్నేహితులున్నారు. కానీ తామరాకు మీది నీటి బొట్లల్లా ఉంటారు.

''ఎక్కడ దిగాలి?'' నీలం షర్టు పక్కనున్న మనిషి అడిగాడు.

''బొంబాయి...'' ఆమె అంది.

''బొంబాయి సరే. ఏ స్టేషన్‌లో...''

''నాకు తెలీదు..'' అంటూ ఆమె చిన్న పిల్లలా భర్తని చూసింది.

వింతగా చూసాం. తెలీకుండా ఎలా దిగుతారు! ఎక్కడ దిగుతారు! ఓల్డ్ స్టోరీ. కాని, మలుపు తిరుగుతోంది.

అతను పర్సులోంచి టిక్కెట్టు తీసి చూపించాడు. అది సిఎస్టీ వరకూ ఉంది.

''కళ్యాణ్‌లో దిగమని అన్నాడు. వస్తానన్నాడు..'' ఈ లోపల సెల్ మోగింది. అతను లేచి ఓ పక్కకి వెళ్ళాడు.

ఆమె మొదలెట్టింది.

''ఆయన అన్నీ చెప్పలేదు. మా మల్లేశాన్ని చదివించడానికి ఇద్దరం చాలా కష్టపడ్డాం. వేరే వాళ్ళ పొలాల్లో పని చేసారు. నేను యిద్దరిళ్ళల్లో వంట చేయడం మొదలెట్టాను...''

మళ్ళీ పాత కథే.

''మాకు పెద్ద చదువుల్లేవు. వాడిని చదివించాలనుకున్నాం... మా కన్నా మంచిగా బతకాలని..''

మేం కూడా అంతేగా. మా తరానికి మా వాడి తరానికి తేడా ఉండాలనుకున్నాం. ఇల్లూ అదీ తాకట్టు పెట్టి అమెరికా పంపాం.

''మా కష్టం అంతా మా వాడికి తెలుసు. అందుకే మమ్మల్ని ఓ రాజూ, ఓ రాణీలాగా వాళ్ళ ఊరు తీసుకెళ్తానన్నాడు. అలాగే చూసుకుంటానన్నాడు..''

మా వాడు ఈ మాటలు అన్నాడో లేదో నాకు తెలీదు. అయితే ఇలాంటి అర్థం వచ్చే మాటలు మొదటిసారి అమెరికా వెళ్ళే ముందు అన్నాడు. తర్వాత పిల్లలు పుట్టాక తీసుకెళ్ళాడు. ఓసారి అక్కడ దుర్గ ఒంట్లో బాగా లేకపోతే, అమెరికాలో అన్నీ ఖరీదు మీరు హైదరాబాద్ వెళ్ళిపొండి, అని మమ్మల్ని అడగకుండా, విశాఖపట్నానికి టిక్కెట్లు కొనేసాడు. వచ్చిన తర్వాత నాలుగు రోజులకి హస్పటల్‌లో చేర్పించాను. అంతె యింటికి రాలేదు. అమెరికా వెళ్ళకపోతే దుర్గ బతికేదా!

''ఎన్నేళ్ళయింది. మీ అబ్బాయి వెళ్ళి...'' ఇంత వరకూ మాట్లాడని తెల్ల చొక్కా మీద చేతుల్లేని గచ్చకాయ రంగు స్వెటర్ వేసుకున్న మనిషి అడిగాడు.

''పదకొండేళ్ళయింది''.

''అమ్మో అన్ని ఏళ్ళయిందా! గుర్తు పడ్తారా!...'' ఎవరో అడిగారు.

పాత కథలో మలుపు. ఇంట్రెస్టింగ్‌గా ఉంది.

''అదే మాట వాడితో చెప్పాం. వాడో ఫొటో పంపించాడు.

'సూటూ, టై'లో ఎంతో చక్కగా ఉన్నాడు. అద్దం కట్టించి, గోడకి పెట్టాం. దాని సంగతి మర్చిపోయాం దాన్ని మాతో తెచ్చుకోలేదు..''

ఏదో జరగకూడనిది జరిగిపోయినట్లనిపించింది.

''ఎలా మరి ఇప్పుడు! పోనీ మిమ్మల్ని గుర్తుపడ్తాడా?''

వాళ్ళ కథని కాదు, జీవితాన్ని వింటూ మనసుతో చూస్తున్నాను.

'మీ ఫొటో పంపారా!'

''మా మల్లేశ్ కూడా అదే అన్నాడు. ఫొటో పంపమని. జగ్గయ్యపేట వెళ్ళి తీసుకున్నాం. ఓ వారం రోజులు వర్షాల మూలంగా తెచ్చుకోలేదు''.

అందరూ తెలీకుండానే తలలూపుతున్నారు.

''అలాగే ఓ రోజున తెచ్చుకున్నాం. అదంతా తడిసిపోయింది. ఎండుతుందని, ఫాన్ కింద పెట్టాం. ఎండాక, కవరు తీసి చూసాం. రెండు ఫొటోలు అతుక్కుని ఉన్నాయి. తీసేసరికి, మొహాల మీద మచ్చలు మచ్చలు. అచ్చులు అచ్చులు..''

అందరం ఉస్సూరుమన్నాం.

''అదే వాడిచ్చిన అడ్రస్సుకి పంపాం. అయినా వాడిని మేము, మమ్మల్ని వాడు గుర్తు పట్టగలం. మా రక్తాన్ని ఎలాగైనా గుర్తుపడ్తాను.

ఇదే సెంటిమెంట్స్ పెద్దవాళ్ళకి. కొడుకులు ఏ సెంటిమెంట్ లేకుండా ఉంటారు. రక్తసంబంధం కన్నా ఆర్థిక సంబంధాలే ఎక్కువ.



## నమిత ఆనందహేల...!

తంతే గారెల బుట్టలో పడ్డట్టు అయింది నమిత పని. కోలీవుడ్‌లో కుర్ర హీరోయిన్ల ధాటికి తట్టుకోలేక అక్కడ తట్టాబుట్టా సర్దేసుకున్న నమితకు అదృష్టం తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి రూపంలో తన్నుకు వచ్చింది. కరుణానిధి ఇటీవల ఓ కథ రాశారట! కోలీవుడ్‌లో దాన్ని సినిమాగా తీయబోతున్నారు. ఈ సినిమాలో ముఖ్య పాత్రకు నమితను రికమెండ్ చేశారట కరుణానిధి. తాను ఆ కథను నమితను దృష్టిలో పెట్టుకునే రాశాననీ, ఆ పాత్ర నమితే వేయాలని కరుణానిధి పట్టుపట్టారట! స్వయంగా ముఖ్యమంత్రి రికమెండ్ చేసిన తరువాత ఇక తిరుగేముంటుంది? ఈ విషయాన్ని కరుణానిధి స్వయంగా నమితకు చెప్పారట! కరుణానిధి విషయం చెప్పగానే నమిత వెనకా, ముందు ఆలోచించకుండా అంగీకరించేసిందట! కోలీవుడ్‌లో తనకు తిరిగి మంచి రోజులు రానున్నాయని నమిత తెగ సంబరపడిపోతోంది!

గుల్బర్గా దాటాం.

''ఇదే ఆఖరు కావచ్చు. మల్లేశ్ ఎప్పటికీ ఉండమని అంటున్నాడు పెద్దవాళ్ళం అయిపోయాం. మేం చేయగలిగేది ఒక్కటే. వాడిని స్వేచ్ఛగా వదిలేయడం.. మా జీవితం మాకుంది''. మేం అలాగే అనుకున్నాం. కానీ, కొడుకు ఒప్పుకోలేదు. పిల్లలు పుట్టిన రెండుసార్లు వెళ్ళాల్సి వచ్చింది. ఆరేసి నెల్లు. ఓసారా రెండు సార్లా! ఎనిమిది సార్లు. ఆఖరికి దుర్గకి ఒంట్లో బాగాలేకపోతే ఇండియా పంపించేసాడు. అక్కడ వైద్యం ఖరీదు అని పాప పుణ్యాల సంగతి ఆలోచించలేదు. లాభనష్టాల గురించే ఆలోచించాడు.

''మీకేదయినా అయితే..''

ఇద్దరూ నవ్వారు.

''మాకా! ఏదయినా అయితేనా! మా ఊళ్ళో వాళ్ళున్నారు. వాళ్ళ మధ్యనే పోతాం. కొడుకు

దగ్గరే పోవాలని నియమేం లేదు కదా!...''.

ఆయనకున్నంత జ్ఞానం, వైరాగ్యం నాకింకా రాలేదు.

''ఇంకా కొడుకుని ఏం చూస్తాం! కష్టపడి చదివించాం. పెళ్ళి చేస్తాం. వాడు వాడి బతుకుని చూసుకోవాలి. మనం పక్కకి తప్పుకోవాలి.. వాడు మమ్మల్ని చూడాలని మేమనుకోవడం లేదు''

మరో మలుపు

నాలో ఉన్నది అదే. కొడుకు తండ్రిని చూడాలి. కానీ, ఇతను వేరే అంటున్నాడు. కొడుకు తండ్రిని చూడాలని లేదు అని.

''టీవీల్లో చూస్తున్నాం పేపర్లలో చూస్తున్నాం. తండ్రి పోతే, హమ్మయ్య బరువు తగ్గింది అనే కొడుకుల గురించి మేం మాత్రం మేం పోతే మా కోసం బాధపడే వాళ్ళ మధ్య ఉంటున్నాం. మేం అందరం ఓ వయసు వాళ్ళం. అందరం ఒకలాగానే ఆలోచిస్తాం. అందరి భావాలూ ఒకటే. ప్రతి నిమిషం మా కోసం జీవిస్తున్నాం. ఊరి సంక్షేమం కోసం మేం అంతా శ్రమపడ్తున్నాం. మా ఊరి చరిత్రని, మాకు తెలిసిన తెలుగు వారి చరిత్రని ముందు తరాల వారికి అందిస్తున్నాం... విన్నాకా, నా కర్తవ్యం ఇదా అనిపించింది. రాత్రి అందరం తినడం అయ్యాక, మేమంతా పడుకో బోయాం. వాళ్ళిద్దరూ. పడుకోడాని కిష్టపళ్ళేదు.

''మాకు నిద్ర రాదు.. మేం యిలాగే కూచుంటాం'' అని వాళ్ళిద్దరూ కింద బెర్త్ మీద కూచున్నారు. నన్ను ఆమె బెర్త్ మీదకి వెళ్ళి పడుకోమన్నారు. నా మధ్య బెర్త్‌ని వాడలేదు.

''మేం లేపుతాం. కాస్త విశ్రాంతిగా ఉంటుంది. పడుకోండి'' అని అంటే వినలేదు.

పూనా వచ్చాక కొడుకు ఫోన్ చేసాడు.

అతను సంతోషంగా ఆమెతో కొడుకు అన్నమాటలు అన్నాడు.

''ఆటోలో డోంబివిల్లి స్టేషన్‌కి వచ్చి, అక్కడి నుంచి లోకల్ తీసుకుని కళ్యాణ్‌లో మనకోసం చూస్తానని అన్నాడు..''

ఆ మాటలు అందరం విన్నాం.

శివయ్య తన జీవితం గురించి చెప్పినంత సులభంగా నేను చెప్పలేను.

అమెరికా జీవితం లోని పై మెరుగులు చెప్పాను. ఎందుకంటే, ఇప్పుడు నా జీవితాన్ని ఏలుతున్నది హిపోక్రెసీ.

పూనా దాటాక వర్షం మొదలయ్యింది.

కొడుకుకి ఫోన్ చేసాడు. ఆమె అతని వైపే ఆత్రతగా చూస్తోంది.

''తీయడం లేదు'' అన్నాడు పాలిపోయిన మొహంతో మళ్ళీ చేసాడు. రింగ్ అవుతోంది. కానీ తీయడం లేదు. వాళ్ళ గాబరా చూసి నేను లేచి వాళ్ళ పక్కనే కూచున్నాను. మా మాటలు వింటున్న మిగిలిన ముగ్గురూ కూడా లేచి బెర్త్‌ని పైకి ఎత్తేసి కూచున్నారు.

కళ్యాణ్ వచ్చేస్తోంది. బయట చీకటి వర్షం.

సెల్ ఎందుకు తీయలేదు! ఏం జరిగింది! అసలు ఏం జరిగి ఉంటుంది! ఏదైనా ఛ.... ఛ.... ఆ ఆలోచన మంచిది కాదు. అతను రాకపోతే మరి వీళ్ళు... భాష తెలీదు... ఊరు కొత్త...

అందరి మత్తు, నిద్ర ఎగిరిపోయింది.

ఏవయిందో సెల్ తీయడం లేదు.

అతనేం మాట్లాడ లేదు. గంభీరంగా ఉండిపోయాడు.

ఆమె కళ్ళు మూసుకుంది. ప్రార్థిస్తోందో ఏమో! నాకు తెలీకుండా నేను కూడా దేవుడిని వేడుకున్నాను. కొడుకుని వీళ్ళని కలపమని.


కళ్యాణ్ వస్తోంది. లైట్లున్నాయి. కానీ చీకటిగా అనిపిస్తోంది. వర్షం బాగానే పడ్తోంది.

''గుమ్మం దగ్గర నుంచుందాం..'' అని అన్నాను.

నిశ్శబ్దంగా చెరో పెట్టె, చెరో చేతిసంచి, తీసుకుని తలుపు తీసుకుని వాష్ బేసిన్ దగ్గర నుంచున్నారు. వాళ్ళిద్దరి వెనకాల మేమంతా నుంచున్నాం.

మరాఠీలో అరుస్తున్న కూలీల గొంతులు, ప్లాట్‌ఫారం మీద మెల్లగా నడుస్తున్న రైలు.

శివయ్య చేయి ఎత్తి రెడీగా ఉన్నాడు. కొడుకు కనిపిస్తే చేయి ఊపడానికి. అతనికి పక్కనే ఆమె కూడా ఆత్రతగా చూస్తోంది.




మేమందరం మెడలు రిక్కించి చూస్తున్నాం. సన్నగా, నల్లగా ఓ ముప్పయి సంవత్సరాల వయసు గల యువకుడి కోసం, వీళ్ళిద్దరి పోలికలు పట్టుకుని, వెతుకుతున్నాం.

ఒక్కసారిగా ఆగింది.

''మీరిద్దరూ ముందు దిగండి. మీ సామానిస్తాం'' అని వాళ్ళని దిగమని, పెట్టెలూ, బాగులు అందించి, మేం కూడా దిగాం.

అందరం మాటలు మర్చిపోయాం.

మల్లేశ్ ఏడీ! అటూ ఇటూ చూస్తున్నాం.

అవడానికి స్టేషన్ పెద్దదే. కానీ, దిగినవాళ్ళు పట్టుమని పది మంది కూడా లేరు.

మరాఠీలో మాటలు, అనౌన్స్‌మెంట్ల వర్షం చప్పుడు.

దడదడలాడుతున్న వాళ్ళిద్దర్నీ లోపలికి నుంచోమని చెప్పి రైలు దగ్గరికొచ్చాం.

మాకే బాధగా ఉంది. ఆ చీకట్లో వర్షంలో అలా ఆ పెద్దవాళ్ళని వదిలేయడానికి. కళ్యాణ్‌లో రైలెక్కువ సేపు ఆగదు.

''అమ్మా... నాన్నా...'' అన్న పిలుపు చీకట్లోంచి చీల్చుకుంటూ వచ్చింది.

ఆ రెండు తెలుగు పదాలు, అందరి ఆందోళనని ఇట్టే తీసేసింది.

''మల్లేశ్''.

ఓ చేత్తో పెద్ద, నల్లటి గొడుగు, రెయిన్‌కోటు, టోపీ వేసుకున్న యువకుడు, వాళ్ళ దగ్గరి కొచ్చి, టోపీ తీసేసి, గొడుగుని, తల్లితండ్రి మీది వర్షం పడకుండా ఉంచి, ఎడం చేత్తో తల్లితండ్రిని తన గుండెలకి హత్తుకున్నాడు.

మాకు మాటలు రాలేదు. గుండె గొంతుకలో అడ్డపడింది మరి. మాటలు వాళ్ళు కూడా మాట్లాడుకోలేదు. ఆ స్పర్శ చాలు. అదే ఎన్నో మాటలు మాట్లాడింది.

గబగబా మా అందర్నీ పరిచయం చేసాడు.

''సెల్ తీయలేదేం, ఒకటే కంగారు పడ్డాం''.

''ఇంటి నుంచి ఆటోకోసం వస్తుంటే, జారి పడ్డాను. అప్పుడు సెల్ ఎక్కడో పక్కనున్న గట్టర్‌లో పడి పోయింది....''

మేం గబగబా రైలెక్కి వాళ్ళని చూసాం.

రెయిన్‌కోటుని తల్లికి కప్పి, తను మధ్యన నుంచుని ఆ గొడుగుని బాగా పైకెత్తి పట్టుకున్నాడు.

అపురూపమైన దృశ్యంలా అనిపించింది. అందులో హిపోక్రెసీ లేదు. నటన లేదు. యాంత్రికంగా లేదు. సజీవం.

రైలు కదిలింది. ఓ గొడుగు కింద ఆ ముగ్గురూ అలా నడుచుకుంటూ ఆ చీకట్లో కలిసిపోయారు.

పాత కథే అయినా ముగింపు చాలా బావుంది.

ఈసారి అమెరికాలో ఓ నెల మాత్రమే ఉండి, మా ఊరు వెళ్ళిపోతాను. అక్కడ గుడి, బడి గ్రంథాలయం. ఇక ముందు నుంచి, నా గురించి, నా కోసం బతకాలి. అతని లాగా... ప్రతీక్షణం నాకోసం.

✻

రచయిత ఫోన్ : 040-27151439